బంజారాహిల్స్‌లోని సింఘానియాస్ వార్షికోత్సవాన్ని బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిగ్‌బాస్ ఫేమ్, సినీ నటి రతికతో పాటు మోడల్స్ ర్యాంప్ వాక్‌తో ఆకట్టుకున్నారు.

– బంజారాహిల్స్,మార్చి 13

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, మార్చి 13: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకాంక్షించారు. బుధవారం మధురానగర్ కమ్యూనిటీ హాలులో మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ..మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని, అప్పుడే సమాజం పురోగమిస్తుందని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి గాయత్రీ భార్గవి, స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ దేదీప్య విజయ్ తదితరులు

శ్రీరామచంద్రస్వామి రూపంలో శ్రీవారు

జూబ్లీహిల్స్‌లోని టీటీడీ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరోరోజు బుధవారం స్వామివారు హనుమంత వాహనంపై శ్రీరామచంద్రస్వామి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు స్వామివారికి సుప్రభాత సేవతో పాటు విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీనివాసుడిని గజవాహనంపై ఊరేగించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. టీటీడీ పాలకమండలి సభ్యురాలు జి.సీతారెడ్డి, ఎల్ఏసీ ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– బంజారాహిల్స్, మార్చి 13

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి

రోడ్డు పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

బండ్లగూడ,మార్చి 13: అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన కార్పొరేషన్ పరిధిలోని బుధవారం హైదర్షాకోట్ గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లక్షల రూపాయలు వెచ్చించి చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిప్యూటీ మేయర్ వెంట నాయకులు సంగీతం దశరథ్, లక్ష్మారెడ్డి, సుజిత్ తదితరులు ఉన్నారు.

మహిళలకు సన్మానం

ఎర్రగడ్డ, మార్చి 13: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'మాత సేవా సమితి' వారు వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలను సన్మానిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాజీవ్‌నగర్ ప్రాంతంలో పర్యటించిన సంస్థ స్థానికంగా పూలు అమ్మే సరస్వతి, పేపర్ అమ్మే ఉష అనే ఇద్దరు మహిళలను ఎంపిక చేసి 'మాత పురస్కార్' అవార్డులను అందజేశారు. ఈ ఇద్దరు మహిళలు కుటుంబ పోషణతో పాటు ఆర్థిక భారాన్ని తమ భుజస్కంధాలపై మోస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కుసుమ విజయశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, రాధిక, శంకర్ పాల్గొన్నారు.

సరస్వతికి అవార్డు అందజేస్తున్న దృశ్యం

రాక్ గార్డెన్‌లో ఆక్రమణలను అడ్డుకోండి

మేయర్‌కు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్

మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

బంజారాహిల్స్, మార్చి 13: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని రాక్ గార్డెన్ పార్కు ఆక్రమణలను అడ్డుకోవాలని, వెంటనే పార్కు చుట్టూ ప్రహరీ నిర్మించాలని కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ బుధవారం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను కోరారు. రాక్ గార్డెన్ స్థలంలో కొంతమంది ఇండ్లు కడుతున్నారని, పర్వతాంజనేయ స్వామి ఆలయం సమీపంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. దీన్ దయాళ్‌నగర్‌లో గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం కేటాయించిన స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడంతో పాటు జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కేటాయించాలని కోరారు. జూబ్లీహిల్స్ రోడ్ నం.46లో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.

కారులో మంటలు.. తప్పిన ప్రమాదం

శంషాబాద్ రూరల్, మార్చి 13: ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగి కారు దగ్ధమైన ఘటన బుధవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా బల్లేపల్లి మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన ఉపేందర్‌రావు టీఎస్ 04ఏఫ్‌డి 3653 నంబర్ గల కారులో డ్రైవర్ రాజేశ్‌తో కలిసి తన స్వగ్రామం నుంచి రాయచూర్ వెళ్తుండగా శంషాబాద్ మండలంలోని మదన్‌పల్లి గ్రామం వద్దకు రాగానే తెల్లవారు జామున 3.30 సమయంలో కారులో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. ఇది గమనించిన డ్రైవర్‌తో పాటు ఉపేందర్ రావు , అతడి స్నేహితుడు కల్యాణ్ వెంటనే కారులో నుంచి కిందకు దిగారు. కారు పూర్తిగా దగ్ధమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లోక్‌సభ సీట్లు కేటాయించాలి

ఖైరతాబాద్, మార్చి 13 : రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు లోక్‌సభ ఎన్నికల్లో అధిక సీట్లు కేటాయించాలని మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మెదక్ లోక్‌సభ స్థానాన్ని నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర కో కన్వీనర్ జగన్ ముదిరాజ్, మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో రిజిస్ట్రార్ వెంకట రమణ తదితరులు

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 13: చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. వెంకట రమణ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ కళాశాలలో ఆడిటోరియంలో మూడు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల సాంస్కృతిక , సాహిత్య పోటీలు ముగిశాయి. ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... సాహిత్య , సాంస్కృతిక అంశాల ద్వారా మానసిక ప్రశాంతత, ఉల్లాసం , మేధోశక్తి పెంపొందుతుందని తెలిపారు. వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ విద్యార్థులు ఈ పోటీల్లో చాంపియన్‌గా నిలిచారు. అసోసియేట్ డీన్, పాలక మండలి సభ్యులు డా. సి నరేందర్ రెడ్డి యూనివర్సిటీ అబ్జర్వర్ డా. త్రివేణి డీన్ ఆఫ్ పీజీ , అనిత , విజయలక్ష్మి పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు. రాష్ట్రంలోని 11కళాశాలలకు చెందిన 205 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

'మహిళను నియమించాలి'

ఖైరతాబాద్, మార్చి 13 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా మహిళను నియమించాలని జై భీమ్ మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్.అంజలి కుమారి కోరారు. ఖైరతాబాద్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళా సాధికారత కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు నూతన చైర్మన్‌ను ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో టి.ప్రసన్న, శోభా రాణి, కె.లక్ష్మి, పుష్ప పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు

ఎస్ఎఫ్ఏ దాసును సన్మానిస్తున్న ఏఎంఓహెచ్ రవి

జూబ్లీహిల్స్,మార్చి13: రోడ్లపై చెత్త వేయకుండా స్వచ్ఛ ఆటోలకే చెత్త ఇవ్వాలని, జీవీపీలు తొలగించినప్పటికీ రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని ఏఎంఓహెచ్ డాక్టర్ రవి హెచ్చరించారు. బుధవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో శానిటేషన్, యూసీడీ సిబ్బందితో కలిసి శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా పకడ్బందీగా పారిశుధ్య నిర్వహణ చేపడుతూ గార్బేజ్ వనరబుల్ పాయింట్ తొలగింపునకు కృషి చేసిన ఎస్ఎఫ్ఏ దాసును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ స్పెషలిస్ట్ సంతోష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాస రావు, ఆర్‌పి కృష్ణవేణి, ఎస్‌హెచ్‌జి మహిళలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అవగాహన అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న జూబ్లీహిల్స్ ఈఆర్ఓ, డీసీ సేవా ఇస్లావత్

జూబ్లీహిల్స్, మార్చి 13: ఓటరు జాబితాపై అందరికీ అవగాహన అవసరమని.. ప్రధానంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు కొత్తగా నమోదవుతున్న ఓటర్ల వివరాలు తెలియాల్సిన అవసరం ఉందని జూబ్లీహిల్స్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ 19 సర్కిల్ డీసీ సేవా ఇస్లావత్ పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ ఇస్లావత్ మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన వారితో పాటు కొత్తగా వస్తున్న ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చడంతో పాటు మరణించిన వారి పేర్లు తొలగించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు.

మొండి బకాయిదారులపై ఉక్కుపాదం

ఆస్తిపన్ను చెల్లించని దుకాణాలను సిబ్బందితో కలిసి సీజ్ చేస్తున్న అధికారులు

జూబ్లీహిల్స్,మార్చి13: ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై జీహెచ్ఎంసీ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను చెల్లింపులలో అలసత్వం వహిస్తున్న వారిపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. బుధవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన అధికారులు పలు ఆస్తులను సీజ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ ఆధ్వర్యంలో ఏఎంసీ కమల్, ఇన్‌చార్జ్ ఏఎంసీ బాల్‌రాజ్ సిబ్బందితో కలిసి ఆయా దుకాణాలను సీజ్ చేశారు.

సీవరేజీ పనులు ప్రారంభం

వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ వెంకటేశ్వరనగర్ బస్తీలో రూ.7.9లక్షల వ్యయం తో చేపట్టిన సీవరేజీ లైన్ పనులను కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... బస్తీలో చాలా కాలంగా సీవరేజీ సమస్యలపై ఫిర్యాదులు వస్తుండటంతో ఇటీవల కొత్త లైన్ కోసం నిధులు మంజూరయ్యాయని కార్పొరేటర్ తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

– బంజారాహిల్స్,మార్చి 13

పౌరసత్వ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

హిమాయత్‌నగర్,మార్చి13: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వల్లీ ఉల్లాఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశంలో ప్రజలు సామరస్యంగా జీవిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇలా ంటి చట్టాన్ని తీసుకురావడం సరికాదన్నారు. రాజ్యాంగం, లౌకిక విలువలకు తూట్లు పొడిచేందుకు కేంద్రం పూనుకుంటుందన్నారు. మత, విభజన చట్టాలను ప్రోత్సహించబోమని, మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్న మోదీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రప్రభుత్వం

హిమాయత్‌నగర్, మార్చి13: నిరుపేద ప్రజల జీవితాలను మెరుగుపర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ నగర కార్యదర్శి ఎస్.ఛాయాదేవి విమర్శించారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీజేపీ భావజాలం, మతోన్మాదంతో ప్రజలను విభజిస్తుందని, ఇది చాలా ప్రమాదమనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. నగరంలో బస్తీల్లో నివాసం ఉండే పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

సంఘటితమై సాధించుకున్నాం

సమావేశంలో అభివాదం చేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

ఖైరతాబాద్, మార్చి 13: దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న మున్నూరు కాపు కార్పొరేషన్‌ను సంఘటితంగా సాధించుకున్నామని తెలంగాణ కొండ దేవయ్య పటేల్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చిందని, ఆ మేరకు మంగళవారం ప్రకటించిందన్నారు. కార్పొరేషన్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కొండా సురేఖ , సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవికుమార్ పటేల్, యువజన విభాగం అధ్యక్షుడు బండి సంజీవ్ పటేల్, రాష్ట్ర కన్వీనర్ మహేందర్ పటేల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్వీ మహేందర్, యూత్ అధ్యక్షుడు శివ, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు మహాసభ హర్షం..

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రకటించడంపై తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ హర్షం వ్యక్తం చేసింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు మణికొండ రమేశ్ కుమార్, మానిక్ ప్రభు, కోశాధికారి ఎల్. హన్మంత రావు, కార్యదర్శి కొంతం సురేశ్ బాబు తదితరులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

హిమాయత్‌నగర్, మార్చి13: రాష్ట్రంలో 30లక్షలకు పైగా జనాభా గల పద్మశాలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ రావు, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల, ఇంజినీర్ విభాగం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య, యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్‌తో కలిసి నారాయణగూడలోని పద్మశాలీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రూప, ప్రధాన కార్యదర్శి స్వప్న, నాయకులు జగదీశ్, జ్ఞానేశ్వర్, కనకయ్య, మల్లేశం, రేఖ, వర్ణలీల, పూర్ణిమ, రుషికృష్ణ, నరేందర్ పాల్గొన్నారు.

పోస్టల్ బిల్లు ఆమోదించడంతో ఉద్యోగులకు ఇబ్బందులు

హిమాయత్‌నగర్, మార్చి 13: కేంద్ర ప్రభుత్వం పోస్టల్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడం వల్ల పోస్టల్ ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని యునైటెడ్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్ యూనియన్ ఎన్.కన్వీనర్ ఎన్.వి.రమణ, ఏఐబీఈఏ కార్యదర్శి బీఎస్.రాములు, సీ.సీజీఈడబ్ల్యూ ఉపాధ్యక్షుడు పి.సురేశ్ అన్నారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో పోస్టల్ బిల్లు-2023 బిల్లును రద్దు చేయాలి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరణ చేసే దిశగా కేంద్రం అడుగులు వేస్తుందని ఆరోపిస్తున్నారు.

కేంద్రం అవలంభిస్తున్న విధానాలపై పోరాటాలు చేసేందుకు కార్మికవర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు బాల్‌రాజ్, రఘునాథన్, శివశంకర్, జానకిరామ్, దుర్గారావు, నాయుడు, వీఎస్. బోస్ తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల జయంతి

శంషాబాద్‌లో....

శంషాబాద్ రూరల్, మార్చి 13: కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి మాట్లాడుతూ.. రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించిన రచయింత్రి కవిరత్న తొలి తెలుగు మహిళా కవి కుమ్మరి కవయిత్రి మొల్ల అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భారతమ్మ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, బీఆర్ఎస్ లీగల్‌సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, దేవేందర్, మహేశ్‌బాబు, కుమార్ పాల్గొన్నారు.

అత్తాపూర్ : తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జయంతిని బుధవారం అత్తాపూర్‌లో నిర్వహించారు. అత్తాపూర్ పాత గ్రామంలో కుమ్మరి సొసైటీ ఆధ్వర్యంలో మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు యాదయ్య, లక్ష్మీనారాయణ, భిక్షపతి, శ్రీరాములు, లక్ష్మణ్, శంకర్, అనిల్, చింటూ పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో కవయిత్రి మొల్ల జయంతిలో పాల్గొన్న కుమ్మరి సొసైటీ సభ్యులు

IN THE COURT OF THE HON'BLE
II JUNIOR CIVIL JUDGE, R.R DIST.
AT : KUKATPALLY
O.S. No. 634 OF 2023
Between:
Akbar Ali Khan ...Petitioner/Plaintiff
And
B. Sai Baba and Others ...Respondents/Defendants
To,
D3. K. Ramulu
S/o. Venkatesh, Aged about:50,
Occ. Real Estate Mediator,
R/o. Babul Reddy Nagar, Katedan
Rajendranagar, Hyderabad.
Phone No. 9347277225
NOTICE
Please take summons that the above Suit filed by the Plaintiff for Perpetual Injunction against you (Defendants No.1 & 2) and the same is posted for your appearance on 21-03-2024. You are hereby given notice that you have to appear before the above Hon'ble Court at 10-30 A.M on 21-03-2024 in the above Original Suit either in person or through your counsel duly instructed by you, without fail. If you fail to appear in the above Suit on the above said date the above Suit will be heard and decided ex-parte by the Hon'ble Court.
(By Order of the Court)
Sd/- M. RAJA RAMESH
ADVOCATE
H.No. 2-1-22/100, P.No:115,
Sai Prashanth Nagar,
Shamshiguda, Opp. JNTU,
KPHB, RR.Dist.500085.
Cell: 8341794796, 9866587114